క్లుప్తంగా

డిప్యూటీ సీఎంను కలిసిన ఎమ్మెల్యే



డిప్యూటీ సీఎం భట్టితో ఎమ్మెల్యే బాలునాయక్

దేవరకొండ: దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ బుధవారం రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కను, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని హైదరాబాద్‌లో కలిసి పెండ్లిపాకల రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కోరారు. ఆర్‌అండ్‌బి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. దేవరకొండ నియోజకవర్గంలో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు.

హాలియా పీహెచ్‌సీని తనిఖీ చేసిన కలెక్టర్



పీహెచ్‌సీని పరిశీలిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

హాలియా : హాలియా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఆస్పత్రికి వచ్చే ఇన్ పేషేంట్లు, అవుట్ పేషేంట్ల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఆమె వెంట ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ అమిత్ నారాయణ్, వైద్య సిబ్బంది ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

డిండి: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో వివిధ కోర్సుల్లో మొదటి విడతలో భాగంగా సీట్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ రాధాకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ కోర్సులో చేరేందుకు పదవ తరగతి ఉత్తీర్ణులై ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 21వ తేదీలోపు http://iti.telangana.gov.inలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు.

రావి నారాయణరెడ్డికి నివాళి



రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాల వేస్తున్న నాయకులు

దేవరకొండ: తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపీ రావి నారాయణరెడ్డి జయంతిని బుధవారం దేవరకొండ పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి హాజరై నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు పల్లె నరసింహ, దేవ సుదర్శన్‌రెడ్డి, నూనె రామస్వామి, వలమల్ల ఆంజనేయులు, పాండురంగా రెడ్డి, జూలూరి వెంకట్రాములు, జూలూరి జ్యోతిబసు, మల్లేష్, అంజయ్య, శివ కుమార్ పాల్గొన్నారు.

12 నుంచి 'అమ్మమాట-అంగన్‌వాడీ బాట'

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఈ నెల 12 నుంచి 17వ తేదీ వరకు 'అమ్మ మాట-అంగన్‌వాడీ బాట' కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఐసీడీఎస్ మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్టు సీడీపీఓ రేఖల మమత చెప్పారు. మూడేళ్లు పైబడిన పిల్లలందరికి ప్రీ స్కూల్‌ఎడ్యుకేషన్ అమలు చేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. 12వ తేదీన ర్యాలీలు, 13న పిల్లలను అంగన్‌వాడీలో చేర్పించడం, 14న మొక్కలను నాటడం, గదులు శుభ్రం చేయడం, 16న అక్షరాభ్యాసం, సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

ఆర్థికసాయం అందజేత

వేములపల్లి: మండలంలోని మొల్కపట్నం గ్రామానికి చెందిన జెర్రిపోతుల నాగరాజు బుధవారం అనారోగ్యంతో మృతిచెందాడు. కాగా బాధిత కుటుంబాన్ని గ్రామానికి చెందిన భవాని తాపి సెంట్రింగ్ యూనియన్ సభ్యులు పరామర్శించి రూ.11,500 అందించారు. అదేవిధంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి రూ.6వేల అందజేశారు. ఎస్ఎస్‌బీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో పల్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, కత్తి జానయ్య, కొమ్మనబోయిన ఆంజనేయులు, ఎల్లబోయిన లింగయ్య, మామిడి అర్జున్, పందుల రమణయ్య, కన్నెబోయిన రమేష్, బొల్లెపల్లి నరేష్, రవి, సైదులు, కరుణాకర్, చంద్రయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేస్తున్న సెంట్రింగ్ యూనియన్ సభ్యులు

విధి నిర్వహణలో నిజాయితీ

- బస్సుల్లో ప్రయాణికులు పోగొట్టుకున్న వస్తువులను తిరిగి అప్పగిస్తున్న ఆర్టీసీ సిబ్బంది

దేవరకొండ: ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులు పోగొట్టుకున్న, మర్చిపోయిన విలువైన వస్తువులను డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది తిరిగి వారికి అప్పగించి తమ నిజాయితీని చాటుకుంటున్నారు. దేవరకొండ నుంచి ఆర్టీసీ బస్సులు వేల మంది ప్రయాణికులను వారి గమ్య స్థానాలకు చేరుస్తుంటాయి. రద్దీ కారణంగా కొంత మంది ప్రయాణికులు తమ బంగారం, ల్యాప్‌టాప్‌లు, విలువైన వస్తువులు ఉన్న బ్యాగ్‌లు, సెల్‌ఫోన్ లాంటివి మరిచిపోతుంటారు. అందులో సెల్‌ఫోన్ నంబర్ల ఆధారంగా తిరిగి వారికి అధికారుల సమక్షంలో అప్పగించి ఆర్టీసీ సిబ్బంది తమ నిజాయితీని చాటుకుంటున్నారు. గడిచిన ఆరు నెలల్లో దేవరకొండ డిపో పరిధిలో పదుల సంఖ్యలో ప్రయాణికులు పొగొట్టుకున్న వస్తువులను తిరిగి వారికి అప్పగించి శభాష్ అనిపించుకున్నారు.

గత ఆరు నెలల్లో పదుల సంఖ్యలో..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఓ ప్రయాణికుడు ఈనెల 2న తన సొంత పని నిమిత్తం ఆర్టీసీ బస్సులో దేవరకొండకు వచ్చాడు. పని ముగించుకున్న అనంతరం ఆయన దేవరకొండ బస్టాండ్ నుంచి మరో పట్టణానికి ఆర్టీసీ బస్సులో బయల్దేరాడు. ఈ క్రమంలో తన సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. బస్టాండ్‌లో పనిచేస్తున్న స్వీపర్ ముత్తమ్మకు ఆ ఫోన్ దొరికింది. ఆమె ఆ ఫోన్‌ను సంబంధిత డిపో అధికారులకు అందజేసింది. అందులోని నంబర్ల ఆధారంగా విచారించిన అధికారులు ఫోన్ పోగొట్టుకున్న ప్రయాణికుడికి తిరిగి సెల్‌ఫోన్ అప్పగించారు. మార్చి 2వ తేదీన మరో ప్రయాణికురాలు తమ కుటుంబంలో జరిగే పెళ్లి వేడుకకు సంబంధించి నూతన దుస్తులు కొనుగోలు చేసింది. దేవరకొండ నుంచి ఆర్టీసీ బస్సులో స్వగ్రామానికి బయల్దేరింది. ఈ క్రమంలో దుస్తులు ఉన్న బ్యాగ్‌ను బస్సులోనే మర్చిపోయి దిగిపోయింది. గమనించిన సిబ్బంది వివరాల ఆధారంగా సదరు ప్రయాణికురాలికి బ్యాగ్ అందజేశారు. మార్చి 6వ తేదీన ఓ ప్రయాణికుడు దేవరకొండ డిపోకు చెందిన బస్సులో ల్యాప్‌టాప్ మరిచిపోయాడు. ఆర్టీసీ సిబ్బంది గుర్తించి తిరిగి అతడికి అందజేశారు. మార్చి 5వ తేదీన మరో ప్రయాణికుడు ఆర్టీసీ బస్సులో రూ.14500 నగదు ఉన్న తన పరుసు మరిచిపోయాడు. గుర్తించిన సిబ్బంది అందులోని వివరాల ఆధారంగా తిరిగి అతడికి అందజేశారు.



ప్రయాణికుడికి ల్యాప్‌టాప్ అందజేస్తున్న ఆర్టీసీ అధికారులు(ఫైల్)

ప్రయాణికులు జాగ్రత్తగా ఉండాలి



ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే వారు తమ విలువైన వస్తువులను జాగ్రత్తగా భద్రపర్చుకోవాలి. దేవరకొండ డిపోకు చెందిన బస్సుల్లో ప్రయాణికులు తమ విలువైన వస్తువులను మర్చిపోయి వెళ్లిపోయిన ఘటనలు చాలా ఉన్నాయి. గమనించిన డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది సంబంధిత అధికారుల ద్వారా పొగొట్టుకున్న వారికి తిరిగి నిజాయితీగా అప్పగించారు.

– పదాల సైదులు, ఏడీఏ, దేవరకొండ డిపో

నెల్లికల్లు పూర్తి చేసి నీరందిస్తాం



చెక్కులు తీసుకున్న భూ నిర్వాసితులతో ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, నాయకులు

- ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): నెల్లికల్లు ఎత్తిపోతల పథకం(లిఫ్టు).. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కలల ప్రాజెక్టు అని, అతి త్వరలోనే దీనిని పూర్తి చేసి కృష్ణపట్టె ప్రాంత రైతులకు సాగునీరు అందిస్తామని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అన్నారు. నెల్లికల్లు లిఫ్టు ఏర్పాటులో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు బుధవారం నెల్లికల్లులో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్‌తో కలిసి ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 270 మంది భూనిర్వాసితులకు గాను వంద మంది రైతులకు చెక్కులు అందజేశారు. గత పాలకులు ఈ ప్రాంత రైతులకు మాయమాటలు చెప్పి గత రెండు ఎన్నికల్లో ఓట్లను దండుకున్నారనే తప్ప, నెల్లికల్లు లిఫ్టుకు తట్టెడు మట్టిని కూడా తీయలేదని ఎమ్మెల్యే జయవీర్ విమర్శించారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఇప్పటి వరకు లిఫ్టుపై పదిసార్లు అధికారులతో రివ్యూ సమావేశాలను నిర్వహించినట్లు గుర్తుచేశారు. ఎమ్మెల్సీ శంకర్‌నాయక్ మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల ఆకాంక్షలు నెరవేరుతాయన్నారు. గిరిజనుల అభివృద్ధికి నిరంతరం పనిచేస్తున్న జానారెడ్డి కుటుంబానికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గిరిజనులు అండగా నిలవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, హాలియా ఏఎంసీ వైస్ చైర్మన్ కాంసాని చంద్రశేఖర్ యాదవ్, మాజీ ఎంపీపీ ఆంగోతు భగవాన్ నాయక్, తహసీల్దార్ అనిల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ కృష్ణానాయక్, నాయకులు గడ్డం సాగర్‌రెడ్డి, పమ్మి జనార్దన్‌రెడ్డి, రమావత్ లాలునాయక్, బీలునాయక్, రమేష్‌నాయక్, మునినాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ భక్తిభావం కలిగి ఉండాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ: ప్రతి ఒక్కరూ భక్తి భావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మిర్యాలగూడ మండలంలోని కేశవనగర్‌లో కోదండ రామాలయం నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేశవనగర్‌లో కోదండ రామాలయం నిర్మించడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి

మాడ్గులపల్లి: ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మాడ్గులపల్లి మండలంలోని బీమనపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠకు భూమి పూజ చేసి ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠకు భూమి పూజ చేసినట్లు తెలిపారు. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కొండేటి జలంధర్, విష్ణువర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ఎమ్మెల్యే పరామర్శ

మాడ్గులపల్లి: మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్ గ్రామానికి చెందిన బొల్లెపల్లి సైదులు మంగళవారం ద్విచక్ర వాహనంపై కిందపడి తీవ్ర గాయాలై మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం సైదులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం సైదులు అంత్యక్రియల్లో పాల్గొని పాడె మోశారు. ఆయన వెంట భూపతి ఉషయ్య, యాదయ్య తదితరులు ఉన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

చింతపల్లి: రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ రమణారావు కోరారు. బుధవారం చింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి, కొక్కిరాల గౌరారంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కొక్కిరాల గౌరారంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆర్డీఓ పాల్గొని మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డులలో ఏమైనా తప్పులు ఉన్నా లేదా అర్హత ఉండి రెవెన్యూ రికార్డులో పేర్లు నమోదు కాకపోయినాఇతర భూ సమస్యలున్నా దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాకాంత్ శర్మ, డిప్యూటీ తహసీల్దార్ అర్షద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు సునీత, రామారావు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

వేములపల్లి: మండలంలోని అన్నపరెడ్డిగూడెం గ్రామంలో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హేమలత, డీటీ కోటేశ్వరి, ఆర్‌ఐలు మహేందర్‌రెడ్డి, స్పందన, జూనియర్ అసిస్టెంట్ సరిత, సిబ్బంది హర్ష, గణేశ్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారం : భూ భారతి రెవెన్యూ సదస్సులు కొనసాగుతున్నాయి. రెండవ రోజు బుధవారం త్రిపురారం మండలం పెద్దదేవులపల్లి రెవెన్యూ పరిధిలోని నర్లకంటిగూడెం, బెజ్జికల్ గ్రామంలో అధికారులు దరఖాస్తులు స్వీకరించారు. నర్లకంటి గూడెంలో 71, బెజ్జికల్ గ్రామంలో 85 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. తహసీల్దార్ ప్రమీల దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీదేవి, ఆర్‌ఐలు సైదులు, సంతోష పాల్గొన్నారు.



వేములపల్లి: దరఖాస్తులను స్వీకరిస్తున్న తహసీల్దార్ హేమలత

కొండమల్లేపల్లి: భూ భారతి చట్టం అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు బుధవారం రెండో రోజు కొనసాగాయి. కొండమల్లేపల్లి మండలంలోని ఫకీర్‌పురం గ్రామంలో నిర్వహించిన సదస్సులో 5 దరఖాస్తులు, చింతకుంట్ల గ్రామంలో నిర్వహించిన సదస్సులో 14 దరఖాస్తులు స్వీకరించినట్లు తహసీల్దార్ నరేందర్, డిప్యూటీ తహసీల్దార్ ప్రశాంత్‌కుమార్ తెలిపారు.

నిడమనూరు : వేంపాడు గ్రామంలో జరిగి భూభారతి సదస్సులో 125 దరఖాస్తులు వచ్చాయి. అసైన్డ్ భూములకు సంబంధించి 79 దరఖాస్తులు రాగా.. సర్వే నెంబరు మిస్సింగ్‌పై 13, మ్యుటేషన్ 9, ఫౌతి కేసులు 4, ఇతర దరఖాస్తులు 13 వచ్చినట్లు తహసీల్దార్ జంగాల కృష్ణయ్య తెలిపారు. వేంపాడు రెవెన్యూ గ్రామ పరిధిలో గగినపల్లివారిగూడెం, కుమ్మరిగూడెం, వెంగన్నగూడెం గ్రామాలు ఉండడంతో పెద్ద సంఖ్యలో దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దారు చెప్పారు. సదస్సులో ఆర్‌ఐలు దాడి రాజిరెడ్డి, సందీప్, అనిల్, జనార్దన్‌గౌడ్, ఈశ్వర్, సైదులు పాల్గొన్నారు.



చింతపల్లి మండలం కొక్కిరాల గౌరారంలో మాట్లాడుతున్న ఆర్డీఓ రమణారెడ్డి

గుర్రంపోడు : భూ వివాదాల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ పి.శ్రీనివాస్ అన్నారు. బుధవారం గుర్రంపోడులో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సులో మాట్లాడారు. భూ రికార్డుల సవరణ, విస్తీర్ణ మార్పులు, సాదాబైనామాలు తదితర సమస్యలకు అర్జీలు అందిస్తే పరిష్కారం చూపుతారని అన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ యాదవరెడ్డి, ఎంపీడీవో మంజుల, మేడి వెంకన్న, ఏవో మాధవరెడ్డి, ఆర్ఐ నజీర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

భూభారతి చట్టంతో భూములకు భద్రత

- ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

మిర్యాలగూడ: భూభారతి చట్టంతో రైతుల భూములకు భద్రత లభిస్తుందని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం దామరచర్ల మండలంలోని నర్సాపురం గ్రామంలో భూభారతి చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. భూభారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారం ధరణి స్థానంలో కొత్తం చట్టం తీసుకొస్తామని చెప్పి కేవలం ఏడాది కాలంలోనే భూభారతి చట్టాన్ని చేస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ధరణి వ్యవస్థ వల్ల అనేక అవకతవకలు జరిగాయని అన్నారు. రైతులకు న్యాయం జరగలేదన్నారు. ధరణి ద్వారా ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కొన్నారని, కానీ ఇప్పుడు భూభారతితో అన్ని సమస్యలు సులభంగా పరిష్కరించడానికి అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ రైతుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ప్రతి గ్రామానికి రెవెన్యూ అధికారులు నేరుగా వచ్చి భూ సమస్యలపై దరఖాస్తులను తీసుకుంటున్నారని ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ శంకర్‌నాయక్

ఎఫ్‌సీఐ సొసైటీ సభ్యులు ఐక్యంగా ఉండాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎఫ్‌సీఐ హమాలీ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ సభ్యులు

మిర్యాలగూడ : సొసైటీ సభ్యులు ఐక్యంగా ఉండి ఉపాధి పొందాలని ఎఫ్‌సీఐ హమాలీ వర్కర్స్ కోఆపరేటివ్ సొసైటీ అధ్యక్షుడు భిక్షానాయక్, సీనియర్ నాయకులు లాలునాయక్ కోరారు. బుధవారం స్థానిక ఎఫ్‌సీఐలో సొసైటీ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. సభ్యుల ఐక్యతను దెబ్బతీసేందుకు కొందరు కావాలని అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీలు జరిగాయన్నారు. చర్లపల్లి ఎఫ్‌సీఐలో డీపీఎస్ కార్మికుడిగా ఉన్న వ్యక్తి అక్కడ విధులు నిర్వర్తించకుండా అనధికారికంగా వేరే వ్యక్తితో పనులు చేయిస్తూ మిర్యాలగూడలో ఎఫ్‌సీఐ కోఆపరేటివ్ సొసైటీ సభ్యుల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.

జంగయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

- మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు

చింతపల్లి: భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకుడు కొలుకులపల్లి జంగయ్య ఆశయ సాధనకు కార్యకర్తలు కృషి చేయాలని మునుగోడు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు కోరారు. బుధవారం జంగయ్య వర్ధంతి సందర్భంగా చింతపల్లిలోని ఆయన స్మారక స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యాదగిరిరావు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం అనేక భూ పోరాటాలు, ఉద్యమాలు నిర్వహించాలన్నారు. పేద ప్రజల పక్షాన సమస్యల పరిష్కారం కోసం నమ్మిన ఎర్రజెండా సిద్ధాంతం కోసం అహర్నిశలు కృషిచేసిన వ్యక్తి జంగయ్య అని కొనియాడారు. ఈ నెల 9న మాల్ వెంకటేశ్వర్ నగర్ లో జరిగే మండల మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, కొలుపులపల్లి కొండల్, గుండ్లపల్లి రాములు, శంషొద్దీన్, జావిద్, అలీ, జలాల్, ప్రవీణ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.



చింతపల్లిలో జంగయ్య స్మారక స్థూపానికి నివాళులర్పిస్తున్న యాదగిరిరావు

రైతులు భూసారాన్ని పరిరక్షించుకోవాలి



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రైతులు, శాస్త్రవేత్తలు

నిడమనూరు : సాగర్ ఆయకట్టులో రైతులు పంట మార్పిడి చేపట్టి భూసారాన్ని సంరక్షించుకోవాలని ఆచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్త ఎస్.లింగయ్య సూచించారు. బుధవారం నిడమనూరు మండలం వెనిగండ్ల గ్రామంలో రైతు ముగింట్లో-శాస్త్రవేత్తలు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విత్తన ఎంపికలో రైతులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రభుత్వ విక్రయ కేంద్రాలు, కంపాసాగర్ పరిశోధన స్థానం, కృషి విజ్ఞాన కేంద్రాలలో దొరికే విత్తనాలు తీసుకోవాలన్నారు. సాగర్ నీటి విడుదల ఆలస్యమైతే పెసరసాగుతో రైతులు లబ్ధిపొందవచ్చాన్నారు. మెట్ట పంటల సాగుపై శాస్త్రవేత్త శ్రీధర్ రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మునికృష్ణయ్య రైతు రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతను వివరించారు. రానున్న రోజుల్లో యూరియా, విత్తనాలు, డీఏపీ వంటి విక్రయాలు రైతు రిజిస్ట్రేషన్ ద్వారా పొందుతారని అన్నారు. కార్యక్రమంలో ఏఈవో విజయచంద్రం, పీఏసీఎస్ డైరెక్టర్ పోలె రవి, అభ్యుదయ రైతులు గోపాల్, విజయ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలను మన ఊరి బడిలో చేర్పిద్దాం

మిర్యాలగూడ అర్బన్ : మన పిల్లలను మన ఊరి బడిలో చేర్పిద్దాం కార్యక్రమాన్ని బుధవారం మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించారు. టీఎస్ యూటీఎఫ్ ఎన్‌రోల్‌మెంట్ ప్రచార జాతను యూటీఎఫ్ పూర్వ జిల్లా అధ్యక్షుడు బంగారయ్య ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాస్‌చారి, రాష్ట్ర కార్యదర్శి నాగమణి, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి, చిన్న వెంకన్న వేదశ్రీ, గేజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కరుణాకర్‌రెడ్డి, మంగ్యానాయక్, రమేష్, కొడిరెక్క జయరాజు, లింగంపల్లి అంజయ్య, ఉస్మాన్ అలీ, మధుసూదన్, శ్యాంసుందర్, నగేష్‌నాయక్, రజియాబేగం తదితరులు పాల్గొన్నారు.

హాలియా : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య దొరుకుతుందని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అనుముల మండల విద్యాధికారి కృష్ణమూర్తి, యూటీఎఫ్ జిల్లా కోశాధికారి రాజు అన్నారు. టీఎస్ యూటీఎఫ్ నల్లగొండ జిల్లా శాఖ చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ ప్రచార జాతను బుధవారం వారు హాలియాలో జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రమాదేవి, మండల బాధ్యులు చింతపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి ఎస్‌కె సయ్యద్ మియా, వెంకట్రామిరెడ్డి, మద్దెల ప్రసాద్. సరిత తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ పాఠశాలలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని టీఎస్ యూటీఎఫ్ నాయకులు అన్నారు. ఆ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచార జాత బుధవారం తిరుమలగిరి మండలంలోని తిరుమలగిరి, నెల్లికల్లు, పిల్లిగుండ్లతండా, యల్లాపురం, యల్లాపురంతండా, కొంపల్లి గ్రామాల్లో కొనసాగింది. ప్రభుత్వ పాఠశాలలపై అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు షేక్ జానీపాషా, విశ్వనాథుల నరేష్, రమావత్ కృష్ణ, మేగావత్ వెంకన్న, మన్నెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో ప్రచారజాతాను ప్రారంభించి మాట్లాడుతున్న బంగారయ్య

గుర్రంపోడు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు కోదాటి మధుసూదన్ అన్నారు. యూటీఎఫ్ ప్రచార జాత బుధవారం గుర్రంపోడు మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా సీపీఎం మండల కమిటీ అధ్యక్షుడు వనమాల కామేశ్వర్, సర్వయ్య ఆధ్వర్యంలో ప్రచార జాతకు స్వాగతం పలికారు. అనంతరం కోదాటి మధుసూదన్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియంతో పాటు కంప్యూటర్ ఆధారిత బోధన చేపడుతున్నట్లు తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు వద్దకు యూటీఎఫ్ ప్రచార జాత రథం చేరుకోవడంతో తహసీల్దార్ పి.శ్రీనివాస్, ఎంపీడీఓ మంజుల మాట్లాడారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని రెవెన్యూ సదస్సుకు వచ్చిన రైతులను కోరారు. అదేవిధంగా కొప్పోలు, పిట్టలగూడెం, చామలేడు, తేనపల్లి, ముల్కలపల్లి, జూనూతుల, తానేదార్‌పల్లి గ్రామాల్లో కూడా ప్రచార జాత నిర్వహించారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి భూతం సైదులు, కె. వెంకన్న, సతీష్‌రెడ్డి, శివ తదితరులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో ప్రచారం నిర్వహిస్తున్న టీఎస్ యూటీఎఫ్ నాయకులు

సంక్షిప్త సమాచారం

చిన్నారులకు అధికారుల అభినందన

నిడమనూరు : ఇటీవల ఖమ్మంలో జరిగిన జాతీయ కరాటే పోటీల్లో ప్రతిభ చూపిన చిన్నారులను తహసీల్దారు కృష్ణయ్య, ఎస్ఐ ఉప్పు సురేష్ అభినందించారు. పోటీల్లో నిడమనూరు చిన్నారులు వీణ, జీవ, శ్రీధరణి, పోతుగంటి రూప, పోలేపల్లి, ఆవుల రాంచరణ్, మాధవసాయి, అర్షిత్, శివశంకర్, దీక్షిత, గాయిత్రీ, నిఖిల్ శ్రీ చరణ్, మోహన్‌వీర్, జగదీష్ చంద్ర, కార్తీక్, చరణ్, జ్ఞానదీప్, చందర్, తేజస్విని, లాస్యప్రియ, మహేశ్వరీ, భవ్య, విజయలక్ష్మి, తన్మయశ్రీ పతకాలు సాధించారు.

పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలి

చింతపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలికవసతుల కల్పించాలని ఏఐఎస్ఎఫ్ దేవరకొండ డివిజన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ శంషొద్దీన్ కోరారు. ఈనెల 12 నుంచి పాఠశాలల పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కారించాలని కోరుతూ బుధవారం చింతపల్లి మండల విద్యాశాఖాధికారి నీరుడు అంజయ్య కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎం.డీ. జావిద్, సీహెచ్ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో పచ్చిరొట్ట విత్తనాలు

అడవిదేవులపల్లి : పచ్చిరొట్ట విత్తనాలు జీలుగ, జనుము విత్తనాలను రైతులకు అందుబాటులో ఉన్నాయని అడవిదేవులపల్లి మండల వ్యవసాయ అధికారిని గుర్రం సరిత తెలిపారు. 30 కిలోల జీలుగు విత్తనాలు సబ్సిడీపై రూ.2137కు, జనుము విత్తనాలు 40 కిలోలు రూ.2510కు ఇస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా ఎస్‌వీటీ

దేవరకొండ: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా దేవరకొండకు చెందిన ఎస్‌వీటీ ఎన్నికయ్యారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ఎస్‌బీఐ ఆవరణలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు.

వీధిలైట్లు వేయాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : మిర్యాలగూడ మున్సిపాలిటీలోని 4వ వార్డు ఈదులగూడెం, 16వ వార్డు హౌసింగ్‌బోర్డుల్లో రాత్రి వేళల్లో విద్యుత్ లైట్లు వెలుగడం లేదని, తక్షణమే వెలిగేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం వన్ టౌన్ బీజేపీ కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్‌కు వినతి పత్రం అందజేశారు. ఆయా వార్డులో రాత్రి వేళల్లో లైట్లు వెలుగకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు.

నేడు ఆలయ వార్షికోత్సవం

కొండమల్లేపల్లి : కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ 14వ వార్షికోత్సవం గురువారం నిర్వహించనున్నట్లు ఆలయ ఆలయ కమిటీ అధ్యక్షుడు సముద్రాల గణయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయంలో గణపతి, పుణ్యావాచకం, అమ్మవారికి అభిషేకం, శాంతి హోమం, శ్రీ లక్ష్మీ నారాయణ కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఈద్గా వద్ద పనుల పరిశీలన

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలోని బంగారుగడ్డ వద్ద ఈద్గాలో పారిశుద్ధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్ బుధవారం పరిశీలించారు. బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రార్థన ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ మురుగు కాలువల్లో వేయవద్దన్నారు. ఈద్గా వద్దకు వచ్చే చెత్త వాహనాలలోనే ఆ వ్యర్థాలను వేయాలన్నారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్‌పెక్టర్ వెంకటరమణ, టీపీఎస్ అంజయ్య, మాజీ కౌన్సిలర్లు ఎండి మాజీద్, ఎంఏ సలీం ఖాద్రీ, ఎండి సాజిద్, అమీర్ షరీఫ్, వసీం షరీఫ్, ఎండి యూసుఫ్ తదితరులు ఉన్నారు.

తహసీల్దార్‌కు వినతి

మిర్యాలగూడ: ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని టీఆర్‌జీఎస్ జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీనునాయక్ డిమాండ్ చేశారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేసి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గణేష్, తరుణ్, లక్ష్మణ్, రమేష్, సైదా తదితరులు ఉన్నారు.